దళారులను ఆశ్రయించొద్దు

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కంగ్టి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి(నారాయణఖేడ్): రైతులు పండించిన వరి ధాన్యం దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో గురువారం వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. మద్దతు ధరతో ఏ గ్రేడ్ ధాన్యం రూ.2060, కామన్ గ్రేడ్ రకం రూ.2040లకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ధన్‌రాజ్‌గిరి, సీసీ రేణుక, కోట ఆంజనేయులు, మనోహర్, శ్రీకాంత్, అహ్మద్, వెంకట్‌రెడ్డి, అంబాజీ, సిద్దు, సంతోష్, రాజుపటేల్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కల్హేర్(నారాయణఖేడ్): వర్షంతో తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం కల్హేర్, బీబీపేట్, ఖానాపూర్(కే)లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య, కోఆప్షన్ సభ్యులు అలీ, ఎంఏ ఘని, డీసీసీబీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, లచ్చవ్వ, కవిత, పీఏసీఎస్ చైర్మన్లు గంగారెడ్డి, కృష్ణాగౌడ్, నాయకులు ఉప్పరి అంజయ్య, కిషన్‌రెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

బోక్కస్‌గాంలో...

సిర్గాపూర్ మండలంలోని బోక్కస్‌గాం పీఏసీఎస్‌లో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుండు వెంకట్‌రాంలు వరి, జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈఓ సతీష్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



నారాయణఖేడ్: మాట్లాడుతున్న సంజీవరెడ్డి

నారాయణఖేడ్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని గురువారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు శంకర్ సేట్, రాజేష్ చౌహాన్, వివేకానంద్, హన్మండ్లు, నాయకులు బోజిరెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీకాంత్, జ్ఞానేశ్వర్‌పాటిల్ పాల్గొన్నారు. అదేవిధంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. నాయకులు శ్రీను నాయక్, రమేష్, నరేష్, రంగ్‌లాల్ పాల్గొన్నారు.

ముగ్గులు వేసి నిరసన

జహీరాబాద్ టౌన్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గురువారం ముగ్గులు వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిత్య, జిల్లా కార్యదర్శి నిషాపాటిల్, జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, రాయికోడ్, ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల అధ్యక్షులు బీరప్ప, నవీన్, మహేష్‌గౌడ్, రజనీకాంత్, నవీన్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య, జిల్లా కార్యదర్శి మహిపాల్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు.



జహీరాబాద్ టౌన్: ముగ్గులు వేస్తూ నిరసన తెలుపుతున్న మహిళా పంచాయతీ కార్యదర్శులు

అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 15మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను గురువారం అందజేశారు. అనంతరం బొల్లారం మున్సిపల్ పరిధిలో 59జీఓ ద్వారా మంజూరైన 37మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, ఎంపీపీ రవీందర్‌గౌడ్, తహసీల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్, కౌన్సిలర్‌లు చంద్రారెడ్డి, హన్మత్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఝరాసంగం: నిరసన వ్యక్తం చేస్తున్న వీఓఏలు



జోగిపేటలో..

18వ రోజుకు వీఓఏల సమ్మె

జోగిపేట(అందోల్): జోగిపేటలో ఐకేపీ వీఓఏలు చేపట్టిన సమ్మె గురువారానికి 18వ రోజుకు చేరుకుంది. సమ్మెకు చందంపేట గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వరూప, అంగన్‌వాడీ టీచర్ పుష్ప, మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు లక్ష్మి తమ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల అధ్యక్షుడు మల్లన్న, వీఓఏలు ఆంజనేయులు, విజయ, సునీత, సువర్ణ, లక్ష్మి, పహీమ్, లాయక్, సుప్రియ, అఫ్సర్, మానస, బాలయ్య, పోచయ్య, అనిత, భాగయ్య, వీరమణి, వాసవి, అశోక్, అశోక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

ఝరాసంగం(జహీరాబాద్): సమస్యలు పరిష్కరించాలని వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఆవరణలో ఐకేపీ వీఓఏలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఓఏలు, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి బీరప్ప జాతర

కోహీర్(జహీరాబాద్): మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో వెలసిన బీరప్పస్వామి జాతరను నిర్వహించనున్నట్లు శ్రీకృష్ణ గొల్లకుర్మ యాదవ సంఘం సభ్యులు తెలిపారు. 5 తేదిన ధ్వజారోహణ, మైలలు తీయడంతో ఉత్సవాలు ప్రారంభమైతాయి. 6వ తేది గంగను తెచ్చి అభిషేకాలు నిర్వహిస్తారు. 7వ తేదిన బోనాలు, అన్నదానం, ఉగ్గకథ కార్యక్రమం నిర్వహిస్తారు. 8వ తేది సోమవారం బీరప్పస్వామి కళ్యాణ మహోత్సవం, ఉగ్గుకథ నిర్వహిస్తారు. 9 తేది మంగళవారం నాగవెల్లి ఉగ్గుకథ కార్యక్రమం ఉంటుంది. 10 తేది బుధవారం గొల్లబీర్ల వారి కడప కడుగుట ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని సంఘం సభ్యులు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రాయికోడ్(అందోల్): మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం సన్‌ఫ్లవర్, జొన్న, మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, వరం రైతు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీరారెడ్డి,తుకారామ్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వింటాలు సన్‌ఫ్లవర్ ధర రూ.6,440, మొక్కజొన్న ధర రూ.1,962, జొన్నల ధర రూ.2,970 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బసవరాజ్ పాటిల్, శంకర్, మాజీ డీఎంఎస్ చైర్మన్ సిద్దప్ప పాటిల్, ఆత్మ చైర్మన్ విఠల్, నాయకులు తుకారాం, అంజి, శేఖర్‌రెడ్డి, ప్రశాంత్ పాటిల్, సంగమేశ్వర్, మహరూఫ్, నర్సింలు సీఈఓ నీలేష్ పాల్గొన్నారు.

రామాలయం పునర్‌నిర్మాణానికి చర్యలు

నారాయణఖేడ్: పట్టణంలోని విశిష్ట చరిత్ర గల రామాలయం శిథిలావస్థకు చేరడంతో పునర్‌నిర్మాణానికి చర్యలు ప్రారంభించారు. ఆలయ పునర్‌నిర్మాణ దాతగా నారాయణఖేడ్‌కు చెందిన ఉమ్మడి మెదక్ జిల్లా జెడ్పీ ప్రణాళికా సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్ వ్యవహరిస్తున్నారు. ఎనిమిది స్తంబాలతో గర్భగుడిని నిర్మించేందుకు గుంటూరు జిల్లా మెడికొండూరు మండలం తుర్కపాలేంకు చెందిన షేక్‌అక్రం గురువారం రూ.50లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అడ్వాన్సుగా అక్రంకు రూ.2లక్షల నగదును నగేష్ షెట్కార్ చేతులమీదుగా అందించారు. పీసీసీ సభ్యులు శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ముత్యపు హన్మండ్లు, కౌన్సిలర్ వివేకాంద్, పాండు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీని బలోపేతం చేయాలి

జహీరాబాద్ టౌన్: రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనకు చరమగీతం పాడుతామని, వైఎస్సార్ పరిపాలన తీసుకొస్తామని వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని 19 వార్డుతో పాటు మండలంలోని కొత్తూర్‌లో గురువారం ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌టీపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైఎస్ఆర్ కలలుగన్న పరిపాలన జహీరాబాద్ నుంచి ప్రారంభమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఇన్‌చార్జి జోనా నరేష్, సంగారెడ్డి ఇన్‌చార్జి సాయినాథ్‌రెడ్డి, నాయకులు గోవింద్ యాదవ్, సతీష్ కుమార్, దత్తరెడ్డి, అభిషేక్, సూర్యకాంత్, మోజెస్,అజయ్, సలోమాన్, రమేష్, మల్లేశ్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

హత్నూర(సంగారెడ్డి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిలో భాగంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బొర్పట్ల గ్రామంలో పారిశుధ్య కార్మికులను శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి వరిగుంతం శంకర్, మండల అధ్యక్షులు గోవు మల్లేశం, మాల మహానాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

నారాయణఖేడ్: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. మండలలోని మనూరు మండలంలోని ఎల్గోయికి చెందిన లక్ష్మికి ఆస్పత్రికి ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.49వేలు, అనితకు రూ.లక్ష, బేబి నాయమొనికి రూ.24వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం సంజీవన్‌రావుపేట్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, సర్పంచ్ ఎంబరి విఠల్, మనూరు ఎంపీపీ కంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, నాయకులు విఠల్‌రావు, నర్సింహులు, గుండన్న పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎర్రకుంటను ఆక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న గ్రేటర్ ఇన్‌ఫ్రా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, కార్మిక యూనియన్ నాయకులు వరప్రసాద్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రేటర్ ఇన్‌ఫ్రా ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ ఇన్‌ఫ్రా పేరుతో కొంతమంది అక్రమార్కులు ఎర్రకుంటను ఆక్రమించి విల్లాలు, నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ విషయమై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను నిలిపివేసి ఎర్రకుంటను కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గోపాలమ్మ, శ్రీకాంత్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

సదాశివపేట(సంగారెడ్డి): మేడే వారోత్సవాల్లో భాగంగా సిద్దాపూర్ కాలనీలోని ఈద్గా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల్లో ఉన్న ప్రతిభను వెలికితేసేందుకు ఈ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఎఫ్ఎస్ఆర్ పరిశ్రమ కార్మికులు, మున్సిపల్, వివిధ పరిశ్రమల కార్మికులు రాజు, సంతోష్ కుమార్, మల్లేశం, నాగరాజు, సందీప్, వేణుగోపాల్, కిషోర్, శ్రీనివాస్, వెంకట్ పాల్గొన్నారు.

పోతిరెడ్డపల్లిలో..

కొండాపూర్(సంగారెడ్డి): మేడే వారోత్సవాల్లో భాగంగా గురువారం పోతిరెడ్డపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ సీఐ శివలింగం, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయమల్లికార్జున్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు రోజు పనిచేస్తూ ఒత్తిడికి గురవుతుంటారని, ఇలాంటి ఆట పోటీలు నిర్వహించడం ఉల్లాసంగా గడపడానికి అవకాశం ఉంటుందన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, మేడే వారోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులు సురేష్, ప్రవీణ్, కొండల్ రెడ్డి, యాదగిరి, శ్రీధర్, బాబురావు, కార్మికులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సిబ్బంది

జోగిపేట(అందోల్): రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రూ.వెయ్యి అదనంగా పెంచుతూ ప్రభుత్వం ఇటీవల ప్రకటించడంతో గురువారం జోగిపేటలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించి వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ప్రవీణ్‌కుమార్, కమిషనర్ తిరుపతి పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన నీలం మధు

పటాన్‌చెరు టౌన్: ఢిల్లీలో బీఆర్ఎస్ జాతీయ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ అజేయశక్తిగా అవతరించనుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి ప్రత్యామ్నాయంగా కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు బలపరుస్తున్నారని తెలిపారు.

బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం



క్రీడలను ప్రారంభిస్తున్న కల్యాణి

జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిన్నారం, నర్సాపూర్, గాంధారీ, బాలానగర్ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఈ టోర్నమెంటులో పాల్గొన్నారు. అనంతరం కళ్యాణి మాట్లాడుతూ జిన్నారంలో బాస్కెట్ బాల్ కోర్టును ప్రత్యేకంగా ఏర్పాటు చేయించామన్నారు. రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను జిన్నారంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అధికారి రవికుమార్, ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మిస్తాం



అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

పటాన్‌చెరు టౌన్: మేడే స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమిస్తామని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య అన్నారు. మేడే వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్థానిక బస్టాండ్ వద్ద మేడే వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ దేశంలో కార్మికులకు ఏడు గంటల పని, ఐదు రోజుల పనిదినాల కోసం రాబోయే కాలంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక యూనియన్లు లేని పరిశ్రమలు ఉండాలని కేంద్రం కోరుకుంటుందని విమర్శించారు. లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు, విష్ణు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

జోగిపేట(అందోల్): జోగిపేటలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు అంబలిని అందజేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభం అయినప్పటి నుంచి మంచినీరు, మజ్జిగలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.



అంబలిని పంపిణీ చేస్తున్న సభ్యులు

సంక్షిప్త వార్తలు

◆ **ప్రతాప్‌రెడ్డి సేవలు మరువలేనివి**

జిన్నారం(పటాన్‌చెరు): దివంగత మాజీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి సేవలు మరువలేనివని మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. ప్రతాప్‌రెడ్డి జయంతి సందర్భంగా గురువారం మండల పరిధిలోని బొల్లారంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రతాప్‌రెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వరప్రసాద్‌రెడ్డి, ప్రవీన్‌రెడ్డి, చంద్రయ్య, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి**

జిన్నారం(పటాన్‌చెరు): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని వసతులు కల్పించాలని జిన్నారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ డిమాండ్ చేశారు. జిన్నారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యంను వడ్డె కృష్ణ, పలువురు నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో సరిపడా సంచులు లేకపోవటంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

◆ **ఇక్రిశాట్ కార్మికులకు అండగా ఉంటాం**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఇక్రిశాట్‌లో పని చేసే కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నియోజవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలో ఇక్రిశాట్ గేట్ వద్ద కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్రిశాట్‌లో పని చేసే కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించగా కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేవిధంగా కృషి చేస్తానని శ్రీనివాస్‌గౌడ్ హామీనిచ్చారు.

◆ **పనులు ప్రారంభించాలి**

నారాయణఖేడ్: నియోజకవర్గ ప్రాంత రైతాంగానికి ప్రయోజనం చేకూర్చే బసవేశ్వర ఎత్తిపోతల పథకం పనులను వెంటనే ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్, జిల్లా నాయకులు చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింహులు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆరోపించారు. ఖేడ్ ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతమన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

◆ **ఘనంగా సేవాలాల్ మహరాజ్ జాతర**

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని పడియాల్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీసేవాలాల్ మహరాజ్, భవానీమాత ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా పూజారి గోవింద్ మహరాజ్ సేవాలాల్ ఆధ్వర్యంలో భవానీమాతలకు ప్రత్యేక పూజలు చేసి తండాలో పల్లకి ఊరేగించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం వితరణ చేశారు. బీఆర్ఎస్ నాయకులు విజయమోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు ఈశ్వర్‌రెడ్డి, రూప్‌సింగ్, ఉమేష్ లాల్ ఎంపీటీసీ కిషన్, మాజీ సొసైటీ చైర్మన్ కిషన్ పవార్, ఆలయ చైర్మన్ అర్జున్‌చవాన్, నాయకులు వీర్‌శెట్టి, మధుచవాన్ పాల్గొన్నారు.

◆ **బీబీపేటలో కంటివెలుగు శిబిరం**

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని బీబీపేటలో గురువారం కంటివెలుగు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 221 మందికి కంటి పరీక్షలు చేశామని సిర్గాపూర్ పీహెచ్‌సీ డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ అరవింద్, పీహెచ్ఎన్ నిర్మల, సిబ్బంది సరిత పాల్గొన్నారు.

◆ **రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**

కొండాపూర్(సంగారెడ్డి): అకాల వర్షాలకు వరి, జొన్న, మామిడి, బొప్పాయి, అరటి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని ఓఎమ్ఎస్ టీం ప్రోపరేటర్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కొండాపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోనాపూర్ (సీ)ఉపసర్పంచ్ మల్లేశం ఓఎమ్ఎస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

◆ **వైభవంగా బ్రహ్మోత్సవాలు**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు భార్గవ నరసింహస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **పటాన్‌చెరు డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడిగా ఆదిత్య**

పటాన్‌చెరు: పటాన్‌చెరు డివిజన్ బీజేపీ నూతన ఉపాధ్యక్షుడిగా ఆదిత్యను ఎన్నుకున్నట్లు ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నాగరాజుయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్న డివిజన్, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పటాన్‌చెరు డివిజన్లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

◆ **జోగిపేటలో ముగిసిన మేడే వారోత్సవాలు**

జోగిపేట(అందోల్): మేడే వారోత్సవాలలో భాగంగా జోగిపేట పట్టణంలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, డ్యాన్స్, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆందోల్ సీపీఎం డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, సీఐటీయూ నాయకులు మల్లయ్య, రాములు, మల్లేశం పాల్గొన్నారు.

◆ **ప్రజా సమస్యలను పరిష్కరించాలి**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ప్రజాసమస్యల పరిష్కారానికి ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజోద్దీన్, రెహమాన్ అన్నారు. మండల పరిధిలోని నందికంది, గొల్లగూడెం, ఇబ్రితాబాద్, వెంకటాపూర్, తిమ్మన్నగూడెం, ఆత్మకూర్, చందాపూర్, పొట్టిపల్లి గ్రామాల్లో గురువారం ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, వినోద, దివ్య, లక్ష్మి, పూలమ్మ, అనుసూజ, రజియాబేగం, తస్లీమ్, పోచయ్య, దేవదాసు, ధనరాజ్, దుర్గయ్య, మహబూబ్ అలీ పాల్గొన్నారు.

◆ **కురిసిన అకాల వర్షం**

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాల్లో గాలులు వీస్తూ ఉరుములతో కూడిన వర్షం అరగంట పాటు కురిసింది. ఆకాశంలో ఒక్కసారిగా నల్లటి మబ్బులు ఏర్పడ్డాయి. ఒక్కసారిగా వర్షం కురువడంతో ద్విచక్ర వాహనదారులు తడిసి ముద్దయ్యారు.

మునిపల్లి మండలంలో..

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని తాటిపల్లి, పెద్దలోడి, పిల్లోడి తదితర గ్రామాల్లో గురువారం కురిసిన అకాల వర్షానికి వరి, మొక్కజొన్న తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. బలమైన ఇదురుగాలులు వీయడంతో ప్రజలు బయందోళనకు గురయ్యారు.

◆ **ఘనంగా శివరాజుపాటిల్ జన్మదినం**

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ నాయకుడు శివరాజ్ పాటిల్ జన్మదిన వేడుకలను గురువారం సదాశివపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటుతో పాటు 500 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొవ్వూరిసంగమేశ్వర్, కొండాపురం జగన్, శేఖర్, సారా కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జయంతి**

సంగారెడ్డి టౌన్ : శ్రీనగర్ కాలనీలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం మాధవానంద సరస్వతీస్వామి పర్యవేక్షణలో లక్ష్మీనరసింహస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

◆ **అంజయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం**

రాయికోడ్(అందోల్): మండలంలోని మహబత్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అంజయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని గురువారం పీసీసీ ఉపాధ్యక్షులు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే సురేష్ షెట్కార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అంజయ్య చేసిన కృషి మరువలేనిదన్నారు.

◆ **కొనసాగుతున్న పారిశుధ్య పనులు**

నారాయణఖేడ్: మున్సిపాలిటీ పరిధిలో కురిసిన అకాల వర్షాలకు పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించేందుకు యుద్ధప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపడుతున్నారు. వివిధ కాలనీలో వరద నీరు నిలువడంతో జేసీబీతో సాయంతో మురుగును తొలగించే పనులను చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, వైస్‌చైర్మన్ అహీర్ పరశురాం, శానిటరీ అధికారి శ్రీనివాస్, కౌన్సిలర్లు పనులను పర్యవేక్షిస్తున్నారు.

◆ **సీపీఆర్‌పై శిక్షణ**

సంగారెడ్డి మున్సిపాలిటీ: జిల్లా కేంద్రం ఎంసీహెచ్ ఆస్పత్రిలో గురువారం సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. ఆస్పత్రి సూపరింటిండెంట్ అనిల్ మాట్లాడుతూ మనిషిని కాపాడేందుకు మొదటి మూడు నిమిషాల వ్యవధిలో చేసే ప్రక్రియనే సీపీఆర్ అని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

◆ **కూలిన ఇంటి పైకప్పు**

మునిపల్లి(అందోల్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షానికి తడిసి మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన ఏడాకులపల్లి సురేశ్ ఇంటి పైకప్పు ముందు భాగం గురువారం కూలిపోయింది. తనకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని బాధితుడు సురేష్ సంబంధిత అధికారులను కోరారు.